

**19** వ వసంతంలోకి ...

# సూర్య

సూర్య దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,22 డిశంబర్ 2025

8 పేజీలు


## సత్యదేవుని సాక్షిగా

# 'దాన'దోపిడి



### అన్నవరం స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితుడు శ్రీరామ్మూర్తి - గురుమూర్తిల బరితెగింపు



పాలకొల్లు సామూహిక ఉచిత వ్రతాల్లో పాల్గొన్న ఈవో త్రినాధరావు... ఇదే వేదికను ఆసరాగా చేసుకుని భక్తుల నుంచి అక్రమంగా రూ.15 లక్షలు వసూలు చేసిన వ్రత పురోహితులు..



పుణ్యం కోసం వచ్చిన అశేష భక్తజనుల జేబులకు దాన చిల్లులు వేసిన వ్రత పురోహితులు

- అన్నవరం స్వామి పరువు తీస్తున్న వ్రత పురోహితులు!
- పాలకొల్లు వేదికగా 3000 కలశాల సామూహిక వ్రతాల్లో అరాచకం
- ఉచితం పేరుతో లక్షల దోపిడీ!
- ఈవో కళ్ళముందే దానాల పేరిట బెదిరింపులు
- భక్తులను భ్రమలో ముంచి జేబులు ఖాళీ చేసిన వైనం
- గతంలో శిక్ష పడ్డ వారికే పెద్ద పేట
- ఈ అక్రమ వసూళ్లపై అన్నవరం నూతన ఈవో త్రినాధ రావు సమాధానం చెప్పాలంటూ భక్తులు డిమాండ్

"భక్తి పునాదులపై దోపిడీ సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్న అన్నవరం వ్రత పురోహితుల బాగోతం పాలకొల్లు సాక్షిగా ఆదివారం బట్టబయలైంది. పుణ్యం కోసం వచ్చిన భక్తులను 'దానం' పేరుతో మానసిక భయానికి గురిచేసి, ఈవో కళ్ళముందే లక్షలాది రూపాయలు వసూలు చేయడం దేవాదాయ శాఖకే తీరని కళంకం. ఉచిత వ్రతాల ముసుగులో సాగిన ఈ'దందాను' ప్రశ్నించాల్సిన అధికారులే మౌనముద్ర దాల్చడం వెనుక ఉన్న మర్మమేమిటి? గతంలో శిక్ష అనుభవించిన వారే మళ్ళీ స్టేజీలెక్కి 'దేవుడి ఫలితం' పేరిట బేరసారాలు ఆడుతుంటే, సామాన్య భక్తుడి నమ్మకానికి దిక్కెవరు?అక్షరాలా15లక్షల రూపాయలకు పైగా అక్రమ వసూళ్ళపై నిగ్గు తేల్చాల్సిన సమయం ఆసన్నమైంది - ఇది కేవలం సామూహిక ఉచిత వ్రతాలుకాదు,స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితుడు మంథా శ్రీరామ్మూర్తి, కథకుడు మల్లాది గురు మూర్తిలు పక్కాగా ప్లాన్ చేసిన పవిత్రదోపిడీ! పై ఉమ్మడి గోదావరి జిల్లాలసూర్యబ్యూరో సామాజిక హితం కోసం అందించిన క్షేత్రస్థాయిలో పరిశోధనాత్మక కథనం...



ఫలితం దక్కాలంటే దానం ఇవ్వాలని భక్తులను బెదిరించిన వ్రత పురోహితుడు గురుమూర్తి

పాలకొల్లు నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

## ఎన్టీఆర్ ఆశయం నుండి

# పుట్టిందే ఎన్టీఆర్ ట్రస్ట్

- ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి- రంపచోడవరంలో మెగా మెడికల్ క్యాంపు







**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను పేద ప్రజలు వినియోగించుకోవాలని, ఎన్టీఆర్ ఆశయం నుండి పుట్టిందే ఎన్టీఆర్ ట్రస్ట్ అని ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రంపచోడవరంలో ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ మెడికల్ క్యాంపులో ట్రస్టీ నారా భువనేశ్వరి ముఖ్య అతిథిగా

- తరువాయి 2లో..

## పవన్ సభ సక్సెస్‌కు అన్నీతానై పనిచేసిన మంత్రి దుర్గేష్

-తీరికలేని షెడ్యూల్ ఉన్నప్పటికీ అధికారులకు, పార్టీ నాయకులకు దిశా నిర్దేశం



**పెరవలి,మేజర్‌న్యూస్:**అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా ఈబృహత్ కార్యక్రమం చేయాలని మంత్రి దుర్గేష్‌కు ఆలోచన వచ్చిందే తడవు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసి ఈ కార్యక్రమానికి వచ్చేలా మంత్రి దుర్గేష్ ఒప్పించగలిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు కావస్తున్నప్పటికీ పెరవలి

- తరువాయి 2లో..

## విద్యార్థుల భవితకు భరోసా..

# సమస్యల పరిష్కారానికి 'మంత్రి' చొరవ!

రామచంద్రపురంలో ప్రత్యేక విద్యార్థి గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

ఒత్తిడిని జయించండి.. అవకాశాలను అందిపుచ్చుకోండి: విద్యార్థులకు మంత్రి పిలుపు





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి అసలైన మూలమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టిసుభాష్‌ఉద్ఘాటించారు.

ఆదివారం రామచంద్ర పురంలోని శ్రీకృత్తివెంటి పేర్రాజు పంతులు కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సమస్యల పరిష్కారార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'గ్రీవెన్స్‌సెల్'కార్యక్రమానికివిశేషస్పందన లభించింది.

**విద్యార్థుల విన్నపాలకు తక్షణ పరిష్కారం..**ఈ గ్రీవెన్స్ సెల్‌లో వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు,ఫీజురియంబర్స్మెంట్,హాస్టల్ వసతులు, త్రాగునీరు,బస్సు సౌకర్యాలు,ఉపాధిఅవకాశాల గురించి మంత్రికి విన్నవించారు. ప్రతి విద్యార్థి సమస్యను ఓపికగా విన్నమంత్రి,అక్కడికక్కడే అధికారులను పిలిచి వాటిపరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. "విద్యార్థులు కేవలం చదువుపైనే దృష్టి పెట్టాలి. మీ సమస్యల పరిష్కారానికి మేమున్నాం. అవసరమైతే విధానపరమైన నిర్ణయాలు తీసుకుని మీకు అండగా నిలుస్తాం." -మంత్రి వాసంశెట్టి సుభాష్ విద్యార్థులతో అన్నారు.

**అండగా సత్యంవాసంశెట్టి ఫౌండేషన్..**విద్యను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందుంటా మని, ఇప్పటికే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 123 మంది విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నా మని మంత్రి గుర్తుచేశారు. ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చదువుకు

- తరువాయి 2లో..

# సత్యదేవుని సాక్షిగా' దాన' దోపిడి

**పాలకొల్లు నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** దైవ చింతనతో, కష్టాలు తీరతాయన్న నమ్మకంతో వచ్చిన వేలాది మంది పుణ్యదంపతుల భక్తిని కొందరు స్వార్థపరులు వ్యాపార వస్తువుగా మార్చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పెనుమదం రోడ్డులోని ఆర్‌ఆర్ రైస్ మిల్లులో ఆదివారం జరిగిన సామూహిక సత్యనారాయణ స్వామి ఉచిత వ్రతాలు భక్తి కంటే ఎక్కువగా 'అక్రమ వసూళ్ల'కే వేదికయ్యాయి. అన్నవరం దేవస్థానం ఈవో త్రినాధరావు ఆదేశాలతో అన్నవరం దేవస్థానం నుంచి స్పెషల్ గ్రేడ్ వ్రత పురోహితులు మంథా శ్రీరామ్మూర్తి పర్యవేక్షణలో, కథకుడిగా గురుమూర్తితో జరిగిన ఈ కార్యక్రమంలో కొందరు వ్రత పురోహితుల బృందం సాక్షాత్తు దేవుడి సాక్షిగా భక్తులను భయపెట్టి మరీ డబ్బులు వసూలు చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**'దానం ఇవ్వకపోతే ఫలితం దక్కదు'**
**పురోహితుల ఉగ్రరూపం**

సుమారు 3000 జంటలు పాల్గొన్న ఈ వ్రతంలో, వ్రతం ముగిసే సమయానికి పురోహితులు అసలు రంగు బయటపెట్టారు. "మీరు చేసిన ఈ వ్రతం ఫలితం దక్కాలంటే దానాలు ఇవ్వాల్సిందే" అంటూ స్టేజీ మీద నుంచే మైకుల్లో హుకుం జారీ చేశారు.

- **గోదానం, గృహదానం, నవగ్రహ శాంతి పేరుతో ప్రతి దంపతుల నుంచి రూ.501 డిమాండ్ చేశారు.**
- **కేవలం వస్త్రదానం అయితే రూ. 251 సమర్పించుకోవాలని నిబంధన పెట్టారు.**

ఇంటి వద్ద వ్రతం చేసుకుంటే బ్రాహ్మణులకు ఇచ్చే దక్షిణ తరహాలో ఇక్కడ కూడా ఇవ్వాలని, అలా ఇవ్వకపోతే వ్రత ఫలితం దక్కదంటూ భక్తులను మానసిక ఆందోళనకు గురిచేయడం గమనార్హం.

**రూ.15 లక్షల అక్రమ వసూళ్లు?**

3000 మంది భక్తుల నుంచి సగటున రూ.501 వంతున లెక్కగడితే, కేవలం గంటల వ్యవధిలో సుమారు 15 లక్షల రూపాయలు భక్తుల జేబుల నుంచి పురోహితుల చేతుల్లోకి వెళ్లాయి. ఉచిత వ్రతాలంటూ ప్రచారం చేసి, చివరలో ఇలా బలవంతపు వసూళ్లకు పాల్పడటంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో భక్తుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడి శిక్ష అనుభవించిన గురుమూర్తి వంటి వ్యక్తులను ఇలాంటి పవిత్ర కార్యాలకు పంపడం వెనుక ఉన్న మతలబు ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**ఈవో మౌనం.. అంగీకారమా?**

అన్నవరం దేవస్థానం కొత్త ఈవో వేంద్ర త్రినాధరావు సమక్షంలోనే ఈ తతంగమంతా జరుగుతున్నా,ఆయనమౌనంగా ఉండిపోవడం విస్మయానికి గురి చేస్తోంది.భక్తుల నుంచి బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తుంటే,అధికారుల పర్యవేక్షణ ఏమైంది? ఉన్నతాధికారులు ఏ ప్రలోభాలకు లోబడి ఈ దోపిడీని ప్రోత్సహిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అప్రమత్తంగా ఉండాల్సిన సమయం**

దేవుడి పేరిట జరిగే సామూహిక కార్యక్రమాల్లో అధికారుల అనుమతి లేని ఏ దానాలు, దక్షిణలుఇవ్వాల్సిన అవసరం లేదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.భక్తిని ఆసరా చేసుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై తక్షణమే దేవాదాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.**ప్రశ్నార్థకం:**అన్నవరం సత్యదేవుని పవిత్రతను బజారున పడేస్తున్న ఇలాంటి వ్రత పురోహితులపై జిల్లా మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు స్పందిస్తారా?లేకఈ'దానాలదందా'ఇలాగే కొనసాగుతుందా? వేచి చూడాలి.

# ఎన్టీఆర్ ఆశయం నుండి పుట్టిందే ఎన్టీఆర్ ట్రస్ట్

మొదటిపేజి తరువాయి

పాల్గొన్నారు. రంపచోడవరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మెనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పర్యటించారు. రంపచోడవరంలో భువనేశ్వరికి గిరిజన సంప్రదాయం ప్రకారం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నారా భువనేశ్వరి మాట్లాడుతూఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు పేదల కోసం ఎప్పుడు ఉంటాయన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయాల నుండి పుట్టిన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను కాలానుగుణంగా ప్రజా వసరాల మేరకు ముందుకు నడిపిస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ నారా భువనేశ్వరి అన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ఆశా జనకంగా ముందుకెళ్తోందన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ఈ ట్రస్ట్ 29 సంవత్సరాల క్రితం ప్రారంభించారన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ఈ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నానని పేర్కొన్నారు. దీని ద్వారా కేవలం వైద్య సేవలే కాకుండా విద్యా, మహిళా సాధికారతకు ఆలోచనలు చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వానికి రికమెండ్ చేస్తామని పేర్కొన్నారు. ఇది కేవలం మా ద్వారానే కాకుండా ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 మెడికల్ క్యాంపులు నిర్వహించామన్నారు. ఈ శిబిరాల ద్వారా ఇప్పటికి 22.64 లక్షల మంది వైద్య సేవలు పొందినట్లు పేర్కొన్నారు. వారికి రూ.22.97 కోట్ల విలువైన మందులను ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. దీనిని మారుమూల ప్రాంతాల్లో సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపుల ద్వారా వైద్య సేవలు అందించామని స్పష్టం చేశారు.ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాధ పిల్లలను చదివిస్తున్నామని ఇప్పటికి 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతూ యూనిఫాం అందిచడం జరిగిందన్నారు. పేద పిల్లకు ఇప్పటి వరకూ రూ.3.50 కోట్లు ఉపకార వేతనాలు అందించామన్నారు. మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు అందించినట్లు తెలిపారు. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించామని పేర్కొన్నారు. ఇదంతా ప్రజలు, దాతల సహకారంతోనే సాధ్యమైందన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకునేందుకు మెగా వైద్య శిబిరానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. శిబిరంలో అందరినీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను భువనేశ్వరి తెలుసుకోవడం విశేషం. శిబిరంలో మొత్తం 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. అనంతరం న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, డయాబెటిస్ వంటి అంశాలపై డాక్టర్లతో అవగాహన కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. అలాగే చిన్నారులకు పోలియో చుక్కలు భువనేశ్వరి వేసారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి భువనేశ్వరి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను, ట్రస్ట్ సేవలను రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి కొనియాడారు. శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్, వంతల రాజేశ్వరి, ముఖ్యనేతలు మాట్లాడారు.కార్యక్రమంలో తొలుత ఏజెన్సీ ముఖద్వారం సీతపల్లి దేవస్థానం గడి బాపనమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఘజమాలతో సన్మానం చేశారు. రంపచోడవరం ఏజెన్సీలో ఎక్కువగా సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ఉన్నారని, దానిపై ఎన్టీఆర్ ట్రస్ట్ వారు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తనిధి బ్యాంకు ఏర్పాటు చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్, వంతల రాజేశ్వరి, పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, ఏపీఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఎఎమ్‌సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, అన్ని మండలాలకు సంబంధించిన అభిమానులు, ప్రజా ప్రతినిధులు, గోరంట్ల బాల రమేష్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గోరంట్ల రఘు రవి రామ్ కిరణ్, ఏపీవో జనరల్ డివిస్వి రమణ, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ సరిత, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, మండలపార్టీ అధ్యక్షులు పి.అనంత మోహన్, జె.వెంకటరమణ, పల్లాల వెంకటరెడ్డి, పి.కాంతారెడ్డి, పుల్లయ్య, షాజహాన్, బొర్రా నరేష్, జి.చంటిబాబు, జి.శేషుకుమార్, సొసైటీ చైర్మన్‌లు బి.హరిబాబు, పి.అర్జున్, కేశవ్, సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, కనిగిరి రాంబాబు, సలాది బాపిరాజు, గణజాల తాతారావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్నదొర, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్నదొర, మాజీ ఎంపీపీ ప్రభ, బుల్లియమ్మ, సత్యవేణి, క్లస్టర్ ఇంచార్జి సింహాచలం, సిద్ధా వెంకన్న దొర, అధిక సంఖ్యలో రోగులు, కూటమి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవితకు భరోసా..
## సమస్యల పరిష్కారానికి 'మంత్రి' చొరవ!

మొదటిపేజి తరువాయి



దూరం కాకూడదన్నదే తమ లక్ష్యమని తెలిపారు.

**సీడాప్ ద్వారా ఉచిత శిక్షణ..** అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సీడాప్ ద్వారా ఉచిత వసతి, భోజనంతో కూడిన నైపుణ్య శిక్షణ ఇస్తామని జేడీఎం కిరణ్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, ఆర్టీసీ డిఎం భాస్కరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.**విద్యార్థుల హర్షం:** తమ సమస్యలను నేరుగా మంత్రికి చెప్పుకునే అవకాశం కల్పించడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా విద్యార్థుల గోడు విన్న మహోన్నత వ్యక్తిగా మంత్రి సుభాష్ చొరవతో తమ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని నమ్మకంగా ఉన్నట్లు వారు పేర్కొన్నా రు. అలాగే వాసంశెట్టి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు, అధికారులకు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పవన్ సభ సక్సెస్‌కు అన్నీతానై పనిచేసిన మంత్రి దుర్గేష్

మొదటిపేజి తరువాయి

మండలానికిఈస్థాయి నాయకులు ఎవరు రాకపోవడం స్థానిక జనసేన నాయకుల కోరిక మేరకు శంకుస్థాపన కార్యక్రమం, బహిరంగ సభ పెరవలిలో నిర్వహించాలని మంత్రి దుర్గేష్ నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకున్నది మొదలు సమయం తక్కువ ఉన్నప్పటికీ పవన్ సభ సక్సెస్ కు అన్నీతానై పనిచేసిన మంత్రి దుర్గేష్ కొవ్వూరు ఆర్డీవో సుస్మిత కు బాధ్యతలు అప్పగించారు.నితీరికలేని షెడ్యూల్ ఉన్నప్పటికీ కొవ్వూరు ఆర్డీవో సుస్మిత, ఇతర అధికారులకు, పార్టీ నాయకులకు, మేఘ ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులకు దిశా నిర్దేశం చేస్తూ మినిట్ టూ మినిట్ మానిటరింగ్ చేశారు. సభ పెరవలిలో నిర్వహించాలని తలచినప్పటికీ సమయం కేవలం నాలుగు రోజులే ఉండటంతో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా సభను సక్సెస్ చేయడానికి ప్రతిరోజు విజయవాడ టు పెరవలి తిరగవలసి వచ్చినప్పటికి ఏమాత్రం అలసట చూపించక కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నిడదవోలు తెదేపా ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావుతో సమన్వయం చేసుకొని బిజెపి నాయకులతో టచ్‌లో ఉంటూ కార్యకర్తల్లో గ్యాప్ రాకుండా చూసుకోవడంతో సభ విజయవంతం అయిందని చెప్పడంలో సందేహం లేదు. పెరవలి మండల చరిత్రలోనే నభూతో నభవిష్యత్ అన్న విధంగా జరిగిన ఈ సభకు భారీగా తరలివచ్చిన జనంతో సభా ప్రాంగణం జనసంద్రమై కనువిందు చేసింది. సభకు వచ్చిన వారు నాలుగు గంటల పాటు కదలకుండా కూర్చుని సభ మొత్తం తిలకించి ఆస్వాదించటం విశేషంగా చెప్పవచ్చు. సభకు ఉమ్మడి గోదావరి జిల్లాల నుండి తరలివచ్చిన కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జనసేన రాష్ట్ర స్థాయి నాయకులు తరలిరావడం చూస్తే మంత్రి దుర్గేష్ అందరివాడు వివాదరహితుడు కాబట్టే అంతమంది నాయకుల తరలివచ్చారని జనసేన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. పవన్ ప్రసంగించిన సమయంలో ప్రజలు చప్పట్లతో ప్రాంగణం మారుమోగుతూ మహిళలు టవల్స్‌తో హంగామా చేయటం చూసిన మంత్రి దుర్గేష్ తానుపడ్డ కష్టం అంతా మర్చి చిరునవ్వులు చిందించారు. ముందుగా అంచనా వేసిన విధంగా సభకు పాతిక వేల మంది పైనే వచ్చి ఉంటారని అంచనా. పవన్ కళ్యాణ్ సభ పెరవలిలో జాతీయ రహదారి ప్రక్కనే ఉండటంతో తణుకు వైపు వెళ్లే ట్రాఫిక్‌ను కుడివైపు నుంచి మళ్లించి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఉండేలా అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. మంత్రి దుర్గేష్ ఇచ్చిన సూచనలు ఎప్పటికప్పుడు అమలు చేసిన కొవ్వూరు ఆర్డీవో సుస్మిత, డిఎస్పి దేవకుమార్, నిడదవోలు సీఐ తిలక్, పెరవలి తహసిల్దార్ కే నిరంజన్, ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ,ఎస్సై ఎం వెంకటేశ్వరావు జనసేన నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు కార్యకర్తలు సహా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన కార్యక్రమం బహిరంగ సభ విజయవంతం అవ్వడానికి కృషిచేసిన అన్ని శాఖల సిబ్బందిని ప్రతి ఒక్కరు అభినందించారు.

# 'ఆదిత్య'లో ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం నిర్వహణ






ధ్యానం ద్వారా విద్యార్థులు పరీక్షలలో భయం, ఆందోళన, వత్తిడిలను అధిగమించవచ్చునని, మనో నియంత్రణకు, ఏకాగ్రతకు శక్తివంతమైన సాధనం ధ్యానమని ఆంధ్రప్రదేశ్ యోగా విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్య చిట్టూరి చిట్టిబాబు పేర్కొన్నారు. ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యోగ విద్యా పీఠం, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి సహకారంతో ఐక్య రాజ్య సమితి పిలుపు మేరకు "అంతర్గత శాంతి–విశ్వ సమరసత" కోసం "2వ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డిసెంబర్–21 ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక కాకినాడ శ్రీనగర్ ఆదిత్య స్కూల్ ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్ నందు ఆదిత్య జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సురేష్ బాబు గారి అధ్యక్షతన, యోగాచార్య చిట్టూరి చిట్టిబాబు మార్గదర్శనంలో "సామూహిక ధ్యాన శిక్షణ" తరగతులను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా యోగాచార్య చిట్టిబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనస్సుని స్వాధీనం చేసుకునే 'అద్భుతమైన ప్రాచీన భారతీయ కళ' ధ్యానమని పేర్కొన్నారు. ధ్యానం కేవలం హిమాలయాలలో ముక్కు మూసుకుని తపస్సు చేసుకునే అఘోరాలుకు, సర్వసంగ పరిత్యాగులకు, స్వామీజీలుకు మాత్రమే పరిమితమైనది కాదని, అధునిక పోటీ ప్రపంచంలో తీవ్ర ఒత్తిడి, ఆందోళనలతో కొట్టిమిట్టాడుతున్న ప్రతీ వ్యక్తికి ముఖ్యంగా విద్యార్థి యువతకు ధ్యానం చాలా మేలు చేస్తుందన్నారు. ప్రతిరోజు దినచర్యలో భాగంగా 30నిమిషాల పాటు ధ్యాన సాధన ద్వారా నేటి మనిషి అధునిక రోగాల బారిన పడకుండా చేసుకోవచ్చునని, తద్వారా నిర్మలత్వం, ఆత్మ విశ్వాసం, ప్రేమ, శాంతి, సానుకూల దృష్టి వంటి వాటితో దైనందిన జీవితంలో సంపూర్ణంగా జీవించవచ్చునన్నారు. యాంత్రిక జీవనానికి విరుగుడుగా, సహజ సిద్ద ఆరోగ్య ఆనందాలకు ధ్యానం 'ఒక దిక్సూచి 'గా సహాయపడుతుందని యోగా గురువు చిట్టిబాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అనంతరం విద్యార్థులతో సూర్య నమస్కారాలు, ప్రాణాయామాలను అభ్యాసం చేయించి, ధ్యానంపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరి ఎన్.కె.దీపక్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, రోజూ సూర్యోదయానికి ముందే యోగ శిక్షణలో పాల్గొంటున్న విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్ సురేష్ బాబుని, హాస్టల్ వార్డెన్ లక్ష్మిని, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లక్ష్మి, రాక్ యోగ, డాన్స్ సెంటర్ డైరెక్టర్ డి.ఎస్. ప్రసాద్, కాయకల్ప యోగ కేంద్రం శిక్షకురాలు పి.కల్పన, నేషనల్ యోగాసన గోల్డ్ మెడలిస్ట్ ఎం.మహిమ, మహాదేవ యోగ కేంద్రం శిక్షకురాలు జోగి భారతి, సిబ్బంది, 300 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

**– టీడీపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య**



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి అని టీడీపి మండల అధ్యక్షులు బొల్లా పేర్కొన్నారు. ఆదివారంఅల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం సబ్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు పాల్గొని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు కార్యక్రమం చేపట్టిందన్నారు. పిల్లలకు పోలియో టీకాలను ఇప్పించడం ద్వారా వారి ఆరోగ్యం బాగుంటుందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు రెండు చుక్కలే రక్ష అని, అప్పుడే పుట్టిన పిల్లవాడి నుంచి ఐదు సంవత్సరాలు వరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి అని ఆయన అన్నారు. పిల్లల ఆరోగ్యం బాగుంతుందన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.

# పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు పిలుపునిచ్చారు. ఆయన ఆత్రేయపురం పీహెచ్సీ లో ఏర్పాటు చేసిన కేంద్రంలో పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది అంతా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్యాధికారులు హైమశ్రీ, సౌమ్య లు మాట్లాడుతూ 2108 మంది చిన్నారులు ఉండగా అందులో 95 శాతం మందికి పోలియో చుక్కలు వేసినట్లు చెప్పారు. ఇందుకోసం 15 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామంలోని మరొక కేంద్రంలో సర్పంచ్ గెడ్డం సుధా రాజు పోలియో చుక్కలు వేశారు. అలాగే బొబ్బర్లంక సచివాలయం వద్ద ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, సర్పంచ్ నరాల శెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న పోలియో చుక్కలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో సూపర్వైజర్లు విజయ, భాను, అరుణ కుమారి, సిబ్బంది ఎన్.నాగమణి, దేవి, వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతో ఆరోగ్యకర సమాజం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మనం ఉండే పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం సాధ్యమవుతుందని వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), సొసైటీ అధ్యక్షులు ముదు నూరి రాంబద్ర రాజు లు అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో మన ఊరు మన బాధ్యత పేరిట ఆత్రేయపురం కాలువ రేవు నుండి కాలేజీ వరకు గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో యువత పాల్గొని పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు డ్రైన్ లో పేరుకుపోయిన పూడికలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే రీతిన శ్రమదానం వంటి పనులు చేస్తూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. చెత్తాచెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో వేసుకోవాలన్నారు. వాటిని రోజు పారిశుద్ధ్య సిబ్బంది వచ్చి వేరే చోటుకు మళ్ళించి శుభ్రం చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వేగేసిన ప్రసాదరాజు, శ్రీనివాసరాజు, ముదునూరి సురేష్ రాజు, గోపిరాజు, చేకూరి రమేష్ రాజు, వుద్దరాజు గాంధీ రాజు తదితరులు ఉన్నారు.

# గుండాలకాలనిలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాలకాలని గ్రామ ంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భారీగా తరలివ చ్చిన అభిమానుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం యాచుకులకు, అనాథలకు భోజనాలు, వాటర్ బాటిల్స్ పంపిణి చేయడం జరిగింది. సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, మండల అధ్యక్షులు ఆకుల రామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాలా వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపిటిసి గొంగటి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామర్ల రేవతి, ఎటపాక మం డలం మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, గుండాల ఉపసర్ప ంచ్ తోట శశి కుమార్, గుండి రాము, జెఎస్సి ప్రెసిడెంట్ మర్మం శంకర్, కాకాని సురేష్, ముత్తిబోయిన రాము, రాసాల నరస య్య, ఆసు రమణ రెడ్డి, నేర్రీబోయిన సందీప్, గోసుల అంజి, శేఖర్ సీతారా ములు, పవన్, నాగ సాయి, వెంకట్, స్మరణ్, నాగరాజు, జీవన్, కొండ లక్ష్మణ్, ఏసుబాబు, అశోక్‌వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

# వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి ఆదివారం కృష్ణ జిల్లా కైకలూరు మండలం చాటకైకు చెందిన గంటసాల నాగరాజు, నీరాజక్షి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.55,980లు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు.

చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ ఏరుబండి శ్రీను స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ప్రజల తరపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులే



– నరేగా రద్దుతో గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి గండి

– సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

**చింతూరు, మేజర్ న్యూస్ :** ప్రజల తరపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అనుసరించిన కమ్యూనిస్టులేనని సిపిఎం పోలీట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ మేరకైనా విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించబడ్డాయంటే అది సిపిఎం పోరాటాల ఫలితమేనని, ఈ పోరాటాలను రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అమరవీరుల స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. సిపిఎం అమరవీరుల సంస్మరణ సభ చింతూరులోని పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా బత్తుల భీష్మార రావు భార్య హైమావతి రచించిన భీష్మ రావు పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తంగా హాజరై బీవీ రాఘవులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను ఒక్కొక్కటిగా వివరించారు. అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతుందని తెలిపారు. పీసా, 1/70 వంటి చట్టాలకు మోడీ ప్రభుత్వం తూట్లు పోడుస్తోందని అన్నారు. మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి పూర్తిగా గండిపడుతుందని వివరించారు. అదేవిధంగా లేబర్ కోడ్ పేరుతో హక్కుల హననం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ పాలసీ కారణంగా విద్యుత్ ఛార్జీలు పెరగబోతున్నాయని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం అవుతున్నాయని, ప్రజలకు వైద్య భరోసా కరువుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యం అందని ద్రాక్షలా మారింది అనడానికి డోలిమోతలే నిదర్శనమని అన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం 79 శాతం నిర్మాణం పూర్తి చేసినప్పటికీ పునరావాసం కేవలం 22 మాత్రమే కల్పించారన్నారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం పరిహారం కల్పించకుండా గోదాట్లో ముంచేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. జీవో నెంబర్ 3 కోసం తక్షణమే ఆర్డినెన్స్ తీసుకురావాలని 100% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గంజాయి నిర్మూలన కోసం జరిగే పోరాటాలలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ మాట్లాడుతూ ఎర్ర జెండా గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు అమరవీరుల స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని అన్నారు. పోలవరం నిర్వాసితులకు అండగా ఢిల్లీలో పోరాటం చేయడంతో పాటు 450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి నిర్వాసితులకు అండగా నిలబడింది సిపిఎం ఒకటేనని అన్నారు. అదేవిధంగా రంపచోడవరం జిల్లా ఏర్పాటు సిపిఎం పోరాట ఫలితం అని అన్నారు. పార్టీలకు అతీతంగా పోరాటాలలో కలిసి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కామ్రేడ్ బేష్మారావు సతీమణి హైమావతి మాట్లాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అమర వీరుల సంస్మరణ సభలో అత్యధిక మంది యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అమరవీరుల కలల్ని నిజం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చింతూరు మండల కార్యదర్శి సీసం సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, సున్నం రాజులు, లోత రామారావు, పి.వెంకట్, మట్ల వాణిశ్రీ, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఏజే రమేష్, నర్సారెడ్డి, వి.ఆర్.పురం ఎంపీపీ కారం లక్ష్మి, నాయకులు మేకల నాగేశ్వరరావు, పులి సంతోష్, బుర్రయ్య, తాత అర్జున్, సోయం చినబాబు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి సత్యనారాయణ రెడ్డి, సూరిబాబు ఎర్రంశెట్టి శ్రీనివాసు, పట్రా ముత్యం కుటుంబ సభ్యులు చిట్టెమ్మ, రమేష్, వెంకటరెడ్డి సతీమణి నాగేశ్వరమ్మ, కుంజా సీతారామయ్య కుటుంబ సభ్యులు కుంజ శీను, పూనం సత్యనారాయణ కుటుంబ సభ్యులు, ఇరుప శ్రీరాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెరవలి సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

– మంత్రి కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో జరిగిన అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపనకార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అతి తక్కువ సమయంలో అహర్నిశలు పనిచేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీస్ సిబ్బందికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, జన సైనికులు, వీర మహిళలకు, మీడియా ప్రతినిధులు, సిబ్బందికి .. మరి ముఖ్యంగా ప్రజానీకానికి మంత్రి కందుల దుర్గేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అందరిఉత్సాహం,కేరింతలు, ఈలల తో సభకు నిండుదనం వచ్చిందన్నారు.. కార్యక్రమం ఆద్యంతం అద్భుతంగా జరిగిందని తెలిపారు. అందరి ప్రోత్సాహం కూటమి ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏదైనా అసౌకర్యంకలిగితే మన్నిస్తారని ఆశిస్తున్నానన్నారు.ప్రజలందరూతనకు ఎప్పటికీ ముఖ్యమే.. మీ అభిమానం అండతోనే గెలిచాను..ఆ గెలుపే తనను ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజాక్షేత్రంలో నిలబెట్టాయన్నారు. ఆ గెలుపే దార్శనికుడైన సీఎం చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో సభ్యుడుగా ఉండడానికి కారణమైంది.. ఆ గెలుపే ఈరోజు పెరవలిలో బహిరంగ సభ ఏర్పాటు కావడానికి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సభకు రావడానికి కారణాలయ్యాయన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో మరింత ఉత్సాహవంతంగా పాల్గొంటారని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిలాగా పని చేస్తానని మరొకసారి హామీ ఇచ్చారు..

తనపై విశ్వాసం ఉంచి కోరిన వెంటనే ఇంత పెద్ద ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో ఏర్పాటు చేసినందుకు, మీ విలువైన సమయాన్ని ఉభయ గోదావరి జిల్లాల ప్రజల కోసం కేటాయించినందుకు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. ఉభయ గోదావరి జిల్లాల దశాబ్దాల కలను నెరవేర్చిన డిప్యూటీ సీఎం తమకు దైవంతో సమానమన్నారు.. తమరు ఇచ్చిన ధైర్యం, స్ఫూర్తితో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నానని వెల్లడించారు. ఈ క్రమంలో నిడదవోలు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ప్రజలందరికీ భరోసా ఇచ్చారు... ఎక్కడెక్కడ నుండో సభకు తరలివచ్చిన ప్రజానీకానికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులకు సభలో మీరంతా చూపించిన మహోన్నత అభిమానానికి మరొకసారి కృతజ్ఞతలు అని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.

# సిఎం రిలిఫ్ ఫండ్ చెక్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణానికి చెందిన బత్తిన దుర్గాప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు రూ. 1,78,208/- లు చెక్‌ను ఆదివారం అందజేశారు. అలాగే కిలపర్తి వీరవెంకట అప్పాజీ శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 62,470/- లు ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి నాయకులు నిమ్మకాయల రంగనాగ్, పెద్దాపురం టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, మహమ్మద్ ఆరిఫ్ ఆలీ, పలువురు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**చింతూరు, మేజర్ న్యూస్ :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చింతూరు డివిజన్లో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లో ఉన్న10,710 మంది 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు గాను ,10,848 మందికి (అనగా ప్రక్క రాష్ట్రాల పిల్లలకు, పేరంటాలపల్లి యాత్రికులు, మోతుగూడెం సంత, కొన్ని రకాల ఫంక్షన్ కు వచ్చిన వారితో, ఇతర సంచార జాతులను కలిపి) పోలియో చుక్కలు వేయడం జరిగిందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో పుల్లయ్య తెలిపారు. మొత్తం మీద 101% సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 731 వైల్స్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు. డివిజన్లో ఈ కార్యక్రమాన్ని ఎఎస్పి బి. హేమంత్, స్థానిక ఎంపీపీ స్కూలు ఎర్రంపేట నందు ప్రారంభించినారు. అదేవిధంగా అన్ని మండలాలలో స్తానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమం విజయవంతమయ్యేందుకు సహకరించారన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో తులసి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పి.పుల్లయ్య, నాలుగు మండలాల్లో ఉన్నటువంటి వైద్యాధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపివోలు, ఎంఈఓలు, వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్ అందరికీ అభినందనలు తెలియజేసినారు.అదే విధంగా సోమ, మంగళవారం నిర్వహించబోవు ఇంటింటి సందర్శన కార్యక్రమంలో ఇంకా ఎవరైనా పిల్లలు వ్యాక్సిన్ వేయకుంటే గుర్తించి వారికి కూడా వ్యాక్సిన్ వేయించి పూర్తిస్థాయిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించడం జరుగుతుందని తెలియచేసారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు




**అమలాపురం.మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అమలాపురం నియోజకవర్గంలో ఇమ్మిడివారపుపాడు, కరక్కాయ పేట,భూపయ్య అగ్రహారంలో ఆశ్రమాల్లో ఉన్న వివిధ ప్రతిభావంతులకు జగన్ పుట్టినరోజు వేడుకలు కుంచే రమణారావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బెడ్ సీట్లు, చీరలు, ఫ్రూట్స్, బ్రెడ్స్ రమణారావు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుడిపూడి భరత్ భూషణ్, వైసీపీ సీనియర్ నాయకులు వేగిరాజు సాయిరాజు, కుడిపూడి శాంతిభూషణ్, తోట శ్రీను, సాధనాల శ్రీను, పినిపే జయరాజ్, నక్క సంపత్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, గంట లక్ష్మీప్రసాద్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

– పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం 'వసూళ్ల' గురుమూర్తి అరాచకం

# కమిషనర్ ఆదేశాలు 'బేఖాతర్'!

- వసూలు చేసిన లక్షలాది రూపాయలు దేవస్థానం ఖజానాలో జమ చేయాలి
- మైక్‌లో ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేసిన గురుమూర్తి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మంత్రి పక్క జిల్లాలో ఉండగానే సామూహిక వ్రతాల పేరుతో బహిరంగ దోపిడీ
- మైకు పట్టుకుని మరీ 'దానాల' వేట.. డబ్బులివ్వకపోతే పుణ్యం రాదని భక్తులపై బెదిరింపులు
- గతంలో సస్పెండ్ అయినా మారని తీరు.. అధికారుల అండతోనే ఈ బరితెగింపా?





మల్లాది గురుమూర్తి
వ్రత పురోహితుడు



వేలాదిమంది భక్తితో వ్రతాలు చేసుకుంటుంటే
స్టేజ్ పైనుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న గురుమూర్తి



సూర్య

భక్తులను దోచుకుంటున్న
పురోహితుడు మల్లాది గురుమూర్తి సస్పెండ్

ఈవో ఆజాద్ సస్పెండ్ చేసినప్పుడు
సంచలన పత్రిక సూర్య లో వచ్చిన కథనం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**పవిత్రమైన అన్నవరం సత్యదేవుని పేరు పలికితే భక్తితో పులకించిపోయే భక్తుల అమాయకత్వాన్ని కొందరు పురోహితులు పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ "అదనపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు" అని ఈ ఏడాది మార్చి 1న స్పష్టమైన ఉత్త ర్వులు(L.Dis.No:B1/COE-12024(51)/43/2025)జారీ చేసినా, అన్నవరం వ్రత పురోహితుడు మల్లాది గురుమూర్తికి మాత్రం ఆ నిబంధనలు పట్టడం లేదు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వేదికగా సాగిన సామూ హిక వ్రతాల్లో ఈయన చేసిన 'వసూళ్ల దందా' ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.

**మంత్రి పర్యటనలో ఉండగానే.. బహిరంగ డిమాండ్!**

ఆదివారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో దేవాదాయ శాఖ మంత్రి పర్యటిస్తుండగా, దానికి అతి సమీపంలోని పాలకొల్లులో గురుమూర్తి తన అరాచకాన్ని ప్రదర్శించారు. 3,000 మందితో ఉచితంగా నిర్వహిస్తున్న సామూహిక వ్రతాల్లో భక్తులను ఆశీర్వదించాల్సింది పోయి.. మైకు పట్టుకుని మరీ "వస్త్రదానం, గోదానం కోసం రూ.501 లేదా రూ.251 ఇవ్వాల్సిందే" అంటూ హుకుం జారీ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**ఆధ్యాత్మిక భయం.. జేబులకు చిల్లు!**

కేవలం డబ్బులు అడగడమే కాకుండా, "డబ్బులు ఇవ్వకపోతే వ్రత పుణ్యం దక్కదు.. గ్రహ దోషాలు పోవు" అంటూ భక్తులను ఆధ్యాత్మికంగా భయపెట్టడం గమనార్హం. దేవుని మీద భక్తితో వచ్చిన సామాన్య భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తూ, గురుమూర్తి సాగించిన ఈ వసూళ్ల పర్వంపై స్థానికులు మండిపడుతున్నారు.

**నిబంధనలు 'తుంగలో'.. అధికారుల వైఫల్యం?**

కమిషనర్ ఆదేశాల ప్రకారం.. పురోహితులు భక్తులను డబ్బులు అడగకుండా ఉండేందుకు వ్రత మండపాల్లో వాయిస్ క్యాప్చర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వ్రతం టికెట్ తీసుకున్నాక ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వక్కర్లేదని మైకుల్లో అనౌన్స్ చేయాలి. కానీ, పాలకొల్లులో ఇవేవీ అమలు కాలేదు. పైగా అధికారుల సమక్షంలోనే స్టేజ్ పైనుంచి ఈ దోపిడీ సాగడం గమనార్హం.

**చరిత్ర అంతా అవినీతే.. అయినా ఆగని ఆగడాలు!**

గురుమూర్తిపై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఎన్నోసార్లు సస్పెండ్ అయిన చరిత్ర ఇతనిది. అయినప్పటికీ రాజకీయ పలుకుబడితో లేదా కిందిస్థాయి సిబ్బంది సహకారంతో ప్రతిసారీ బయటపడుతూనే ఉన్నారు. పురోహితులకు 'సర్వీస్ రిజిస్టర్' లేకపోవడం ఇతనిలాంటి వారికి వరంగా మారింది. చేసిన తప్పుల వివరాలు రికార్డుల్లో ఉండకపోవడంతో, పదేపదే అదే దందాకు పాల్పడుతున్నారు.

**ఈవో సీరియస్..సస్పెన్షన్‌కు ఆదేశాలు!**

ఈ ఘటనపై భక్తులు, జాతీయ దినపత్రిక సూర్య బ్యూరో వీడియో సాక్ష్యాలతో అక్కడ వసూలు చేసిన నోట్ల కట్టల సంచులతో సహా కొత్త ఈవో వేంద్ర త్రినాధరావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈవో తక్షణం స్పందించారు. వీడియో పరిశీలించి దానాల పేరుతో భక్తులను వేధించి దేవస్థానం పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన గురుమూర్తితో పాటు సూపర్వైజర్ శ్రీరామూర్తి, అక్కడికి వెళ్లిన బృంద సభ్యులందరిని సస్పెండ్ చేస్తామని, వీరి వెనుక ఎంతమంది ఉన్నా కఠిన చర్యలు తప్పకుండా తీసుకుని సత్యనారాయణ స్వామి ప్రతిష్టకు భంగం కలగకుండా, భక్తులకు అసౌకర్యం అనేది లేకుండా చూడడమే తన ముఖ్య విధి అని ఈవో త్రినాధ రావు 'సూర్య బ్యూరోకు స్పష్టం చేశారు.

**భక్తులు ముక్తకంఠంతో డిమాండ్..**
**వీరిపై క్రిమినల్ కేసులు పోలీస్ స్టేషన్‌లో పెట్టాల్సిందే..!**

గురుమూర్తి లాంటి చీడపురుగులకు కేవలం సస్పెన్షన్లతో సరిపెట్టకుండా, అన్నవరం దేవస్థానం ప్రతిష్టను మంటగలుపుతున్న ఇలాంటి వారిని మరికొందరు వ్రత పురోహితులను శాశ్వతంగా సర్వీస్ నుండి తొలగించాలని, పాలకొల్లు వీడియోని ఆధారంగా భక్తుల నుంచి దోచేసిన లక్షలాది రూపాయలు వెనక్కి రప్పించడానికి వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఆశిస్తున్న 'హస్సల్ ఫ్రీ' అనగా భక్తులకు ఇబ్బందులు లేని దర్శనం, వ్రతం అమలు కావాలంటే ఇలాంటి 'వసూళ్ల రాజాల'కు తక్షణమే చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# పేదల పెన్నిధి జగన్

- ఆత్రేయపురంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పల శ్రీధర్ లు అన్నారు. ఆదివారం డిసిసిబి మాజీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు స్వగృహం వద్ద ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చూరగొన్న మహోన్నత వ్యక్తి జగన్ అని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అంతా ఐక్యంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు గొట్టుముక్కల గోపిరాజు, ముదునూరి కృష్ణంరాజు, వేగేసిన గోపాల్ రాజు, సరేళ ధనలక్ష్మి సత్తిపండు, బసవయ్య, రొట్టె దావీదు, కేత ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

# పోలియో నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలి

- ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో పోలియో నిర్మూలించేందుకు ప్రజలంతా సహకరించాలని, పలు ప్రాంతాల్లో పోలియో క్యాంపులు ఏర్పాటుచేసి, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పాల్గొని పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాలు ఏర్పాటుచేసి పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ పరిధిలోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 18,164 మందికి పోలియో చుక్కలు వేయడానికి 591 పోలియో చుక్కల కేంద్రాలు, 75 రూట్లు, 28 మొబైల్ టీమ్స్ ద్వారా 32,560 పోలియో చుక్కలు డోసులు వేయుటకు ఎనిమిది పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 22వ తేదీ సోమవారం, 23వ తేదీ మంగళవారం రెండు రోజులపాటు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు పిల్లలకు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలియో చుక్కలు వేయించని పిల్లలకు పోలియో వచ్చే ప్రమాదం ఉన్నందున ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన తెలిపారు. వైద్య అధికారులు సిబ్బంది బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పి.సరిత, డాక్టర్ వినోద్, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, హెచ్.వి.జానకి, వీఆర్వో మార్తమ్మ, సూపర్వైజర్ విజయ కుమారి, వెంకటరమణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుంది -ఎమ్మెల్యే



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఎస్ జి రోడ్ నుండి హైస్కూల్ మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రూ. 2. కోట్లతో తలపెట్టిన సిమెంట్ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కాట్రావులపల్లి ఎస్ జి రోడ్ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు సుమారు రెండు కోట్ల రూపాయలతో ఒక కిలోమీటర్ పొడవు సింగిల్ రోడ్డును డబల్ రోడ్డుగా ఏడు మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేసేందుకు ఈరోజు శంకుస్థాపన చేస్తున్నామని కాంట్రాక్టర్ సుంకర వెంకటరమణ, ఇంజనీర్లు సిహెచ్ సాయికిరణ్, కేస్ రాఘవరావు కలిసి రోడ్డు తొందరగా పూర్తి చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కొత్త కొండబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కంటే రామారావు, బిక్కిన బాబి, కారి చర్ల సత్తిబాబు, పప్పు గణేష్, కాకరపల్లి కామేష్‌నిరాయుడు శివ, సూరిమిల్లి సత్తిబాబు, మారిన శ్రీనివాస్, లంక సత్తిబాబు, పోలినాటి ఎర్రా శాస్త్రి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# పోలియోను తరిమికొట్టేందుకే పల్స్ పోలియో

– ప్రతి చిన్నారికి పోలియో డ్రాప్స్ వేసేలా సిబ్బంది చర్యలు చేపట్టాలి
– ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకే ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి చిన్నారికి పోలియో డ్రాప్స్ వేసేలా వైద్య, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో యాదగిరి ఈశ్వర రావు అన్నారు. రాజవొమ్మంగిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కొండపల్లి, శరభవరం, అప్పన్నపాలెం గ్రామాలలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలానే బడదనాంపల్లి గ్రామంలో మండల టిడిపి ప్రెసిడెంట్, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం డాక్టర్ సుష్మా ఆధ్వర్యంలో1338 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. 28 గ్రామాలలో 28 బూతులకు చెంది1125 పిల్లలు,బయట నుండి వచ్చిన 213 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి సుష్మ తెలిపారు. అలానే లాగరాయి పీహెచ్సీ పరిధిలో 16 బూత్లకు చెంది 647 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారి శరత్చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సత్తిబాబు, టిడిపి నాయకులు పెద్ది రెడ్ల సత్తిబాబు, రాజవొమ్మంగి వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్స్ మరియు సామజిక కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొనుట జరిగింది.

## ఎమ్మెల్యే చొరవతో మృతదేహం తరలింపు



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అడ్డతీగలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గంగవరం మండలం మోహనాపురం గ్రామానికి చెందిన కడపల సుధారాణి అనే యువతీ అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. మృతదేహాన్ని వారి స్వగ్రామం మోహనాపురం తరలించడానికి ఎటువంటి వాహనం అందుబాటులో లేకపోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు బేరా బాలయోగి ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తాను సొంత నిధులతో ఏర్పాటుచేసిన అంబులెన్స్‌ను రంపచోడవరం నుండి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి రప్పించి అందులో మృతి చెందిన యువత మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి తరలించారు. ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయం తీసుకెళ్లడంతో పాటు మృత దేహాన్ని తమ గ్రామానికి ఎటువంటి ఖర్చు లేకుండా తరలించిన ఎమ్మెల్యే శిరీష దేవికి తెలుగుదేశం పార్టీ నాయకులకు మృతురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## భోజన ఏర్పాట్లలో నిర్వాహకులు విఫలం



**సామర్లకోట మేజర్ న్యూస్ :** 4వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలకు 12 రాష్ట్రలు నుండి 1000 మంది విద్యార్థులకు సంబంధించిన భోజన ఏర్పాట్లలో నిర్వాహకులు విఫలమయ్యారు. డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో వారండాలో పిల్లలకు కరాటే ట్రైనర్లకు పిల్లలు తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన భోజనం ప్రదేశం ఇరుకుగా ఉండడంతో భోజనాలు కొంతమందికి అందని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు అందని పరిస్థితి. జనాలు 12 దాటి రావడంతో అప్పటికే పోటీలు ముగించుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లే విద్యార్థులు భోజనం దొరక్క ఇబ్బందుల పడ్డారు నిర్వాకులు భోజన సంబంధిత హాల్లో భోజనాలు ఏర్పాటు చేయకపోవడంతో వరండాలో పెట్టడం వలన కరాటే విద్యార్థులు బయటకి గేట్ వరకు బారులు తీరారు రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విధంగా జరగడంతో ట్రైనర్లు ఇబ్బందులు పడ్డారు కొంతమంది కరాటే విద్యార్థులకు భోజనాలు అందని పరిస్థితి ఏర్పడింది.

# జనం మెచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి

– పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జనం మెచ్చిన నాయకుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పిఠాపురం వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ కేక్ ను కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వృద్ధులకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పాలనా కాలంలో ప్రజా సంక్షేమ పాలన అందించారని, నూతన ఆవిష్కరణలు, సరికొత్త పాలన విధానాలను అమలుపరిచి దేశం మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వైపు చూసేలా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా జగన్మోహన్ రెడ్డి తన పాలనలో అడుగులు వేస్తూ గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలు ... సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వావలంబన సాధించే దిశగా జగన్మోహన్ రెడ్డి పాలన చేశారని, జగన్మోహన్ రెడ్డి పాలన మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలన కొరకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజల తరపు నుండి అధినేత జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. వైసీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో పిఠాపురం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వంగా గీతా విశ్వనాథ్ సోషల్ మీడియా టీంతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కానూరులో పల్స్ పోలియో కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో డిసెంబర్ 21వ తేదీ ఆదివారం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హేమరాజు, డాక్టర్ పి తేజశ్రీల ఆధ్వర్యంలో సిబ్బంది నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, ప్రేమ్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను గ్రామ సర్పంచ్ బావన మధు పూర్ణచందు హాజరై ఐదేళ్ల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.నిఈ సందర్భంగా సర్పంచ్ బావన మధు పూర్ణచందు మాట్లాడుతూ, “పోలియో వంటి ప్రమాదకర వ్యాధి నుండి చిన్నారులను రక్షించడానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనది. ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, కానూరు జనసేన పార్టీ అధ్యక్షుడు రంకిరెడ్డి ప్రసాద్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా విస్తృత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కానూరు పీహెచ్సీ పరిధిలో 97 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి

– కానూరు పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ హేమరాజు, డాక్టర్ తేజశ్రీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డిసెంబర్ 21వ తేదీ ఆదివారం పల్స్ పోలి యో కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె. హేమరాజు, డాక్టర్ పి. తేజశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సవత్సరాల వయస్సు గల పిల్లలు 4337 లక్ష్యం ఉండగా 4206 మంది పిల్లలకు వేసియున్నామని మిగిలిన పిల్లలకు రేపు మరియు ఎల్లుండి వైద్య సిబ్బంది గ్రామంలో గృహ సందర్శ నములో వారికీ కూడా పోలియో చుక్కలు వేయటం జరుగుతుంది అన్నారు. మొదటి రోజు 97 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి అయినట్లు వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు, సువర్వైజర్స్, ఏయన్యమ్‌లు, హెల్త్ అసిస్టెంట్లు, యమ్ యల్ హెచ్ పిలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## పోలియో రహిత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం





**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు విజ్జనశివ చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం జరిగింది. శతాబ్దాల కాలంగా మానవాళిని పీడించిన పోలియో మహమ్మారికి కేవలం “రెండు చుక్కలు” శాశ్వత ముగింపు పలుకుతాయని, అందరూ నిర్లక్ష్యం చేయకుండా తమ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు.నిఈ పోలియో చుక్కలు కేంద్రం ఇండస్ట్రియల్ కాలనీ, రాజీవ్ కాలనీ, టిట్కో హౌసెస్‌లో సచివాలయం 5 సెక్రెటరీ, వాచీవీ లు,ఆశా వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్నిసేవలు అందించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మూర్తి, ఓలిపల్లి వినోద్ పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేద్దాం... పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

**- ఎంపీడీవో జి.రాజ్ మనోహర్**



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు రెండు చుక్కలు వేయించి పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గల్ల రాజు మనోహర్ తెలిపారు. ఆదివారం మండలములోని హుకుంపేట అన్నదేవరపేట పిహెచ్‌సి పరిధిలో గల చిన్న పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక గోపాలపురంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రాజ్ మనోహర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కొరకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతీస్తూ కొట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లి తన బిడ్డకు వ్యాక్సినేషన్ వేయించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుకోవటానికి కృషి చేయాలన్నారు రెండు పీహెచ్‌సి ల పరిధిలో 7077 చిన్నారులు ఉండగా 6817 మంది చిన్నారులకు రెండు చుక్కలు మందు వేయడం ద్వారా 96% పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పడమటి శ్రీనివాసరావు, ఈలీ శరత్ బాబు, మద్దిపాటి రమేష్ బాబు, వైద్యులు డాక్టర్ పి.స్వర్ణలత, బి.నవ్యశ్రీ, బి.వి.వి.దుర్గాభవాని, ఎన్.గాయత్రి, పీహెచ్ఎన్ లు బి.మల్లికార్జునరావు, అమరావతి, కే.పద్మ, రూతమ్మ, శ్యాంబాబు, సూపర్వైజర్లు భాష, కృష్ణవేణి, త్రిమూర్తులు మరియు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# కవులకు ఘన సన్మానం



**కొత్తపేట,మేజర్ న్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక అమలాపురంలో నిర్వహించిన 160వ జాతీయ శతాధిక కవి గాయక సమ్మేళనంలో కొత్తపేట కవులు కవితా గానం చేసి ప్రతిభను కనబరిచారు. శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాష సంస్కృతి శాఖ సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కొత్తపేటకు చెందిన కవి, ప్రియదర్శిని బాలవిహార్ హైస్కూల్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్,కవి నటుడు అధ్యాపకుడు పాత్రికేయుడు డాక్టర్ వి.వి.వి.ఎస్ సుబ్బారావు,కవి ప్రభుత్వ ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కాజా మొహిద్దిన్ కవితా గానం చేసి అందరిని మెప్పించారు. దానిని పురస్కరించుకుని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళా రత్న డాక్టర్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ కుమార్,ఎ.పి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీ కళారత్న డాక్టర్ కొండా నరసింహారావు దంపతులు శ్రీ శ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్ బి.వి.వి సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి కళావేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి,కళావేదిక గౌరవ సలహాదారు డాక్టర్ కావూరి శ్రీనివాస్ తదితరుల చేతుల మీదుగా పూల మాలలు,శాలువాలు మెమొటోలు ప్రశంసా పత్రాలతో కొత్తపేట కవులను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఒలివల స్వస్థతశాల సెమీ క్రిస్టమస్ వేడుక



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** క్రీస్తు జన్మదినం ప్రపంచ మానవాళికి శుభదినంగా అభివర్ణించబడుతుంది అని బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ నెంబర్ రెవరెండ్ పమ్మి అమృతం పేర్కొన్నారు.

మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో ఆదివారం సాయంత్రం ఒలీవల స్వస్థశాల ఆవరణలో పాస్టర్ శాంతి కిరణ్ అధ్యక్షతన జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైయ్యి ప్రశాంగించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని క్రీస్తును అనుసరించి నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమాన ంతరం వచ్చిన భక్తులందరికీ భారీ విందుని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుంచే రాజు, వెలుగొట్ల రాజు, సరాగుల రవికిరణ్, నేరేడుమిల్లి నాగేశ్వరరావు, రొక్కాల ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# 4వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు




**సామర్లకోట మేజర్ న్యూస్ :** 4వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు కరాటే కోచ్ డి.శంకర్ ఆద్వర్యంలో ఆదివారం డి.ఎన్.ఆర్ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు.ఈ చాంపియన్ షిప్ పోటీలను లయన్స్ మొదటి వైస్ గవర్నర్ చిట్టినీడి శ్రీనివాస రావు, కరాటే ఇండియా చీఫ్ మల్లికార్జున గౌడ్‌లు ప్రారంభించారు. దేశంలోని సుమారు 10 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు, చిత్తులూరి వీర్రాజు,ఏలేటి రమేష్, బడుగు సీతారామరాజు తదితర లయన్స్ క్లబ్ నాయకులు, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసి కోచ్‌లు పాల్గొన్నారు. భోజన ఏర్పాట్లలో నిర్వాహకులు విఫలం ని4వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలకు 12 రాష్ట్రలు నుండి 1000 మంది విద్యార్థులకు సంబంధించిన భోజన ఏర్పాట్లలో నిర్వాహకులు విఫలమయ్యారు.

డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వారండాలో పిల్లలకు కరాటే ట్రైనర్లకు పిల్లలు తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన భోజనం ప్రదేశం ఇరుకుగా ఉండడంతో భోజనాలు కొంతమందికి అందని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు అందని పరిస్థితి. జనాలు 12 దాటి రావడంతో అప్పటికే పోటీలు ముగించుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లే విద్యార్థులు భోజనం దొరక్క ఇబ్బందుల పడ్డారు. నిర్వాహకులు భోజన సంబంధిత హాల్లో భోజనాలు ఏర్పాటు చేయకపోవడంతో వరండాలో పెట్టడం వలన కరాటే విద్యార్థులు బయటకి గేట్ వరకు బారులు తీరారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విధంగా జరగడంతో ట్రైనర్లు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది కరాటే విద్యార్థులకు భోజనాలు అందని పరిస్థితి ఏర్పడింది.

## మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని పెద్దాపురం నియోజక వర్గంలో మెగా రక్త దాన శిబిరం, వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో సామర్లకోటలోని అన్నపూర్ణ ప్రైవేటు కళ్యాణం మండపంలో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజక వర్గంలోని పలువురు వైసీపీ నాయకులు రక్తదాన చేయగా, వైద్య శిబిరంలో, కంటి వైద్య శిబిరంలో పలువురు బీపీ,షుగర్,కంటి వంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మందులు అవసర మైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ బాబు,పాగా సురేష్ కుమా ర్, దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీ నారాయణ, ఇరుసు మళ్ళ సాయి, పాలికి కుసుమ చంటిబాబు,రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహొన్నత్,దృష్టి ఆసుపత్రి సిబ్బంది,వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సాయం చేశారు. కొత్తపేట మండలం, బిళ్ళకుర్రు శివారు శ్రీనివా సపురం గ్రామానికి చెందిన దూనబోయిన వెంకటేశ్వరావు (35) రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోవడంతో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వరావు ప్రాణాలు నిలవాలంటే అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉందని, అందుకు సుమారు రూ.18 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సేవా సంస్థ మానవతా దృక్పథంతో స్పందించి,వెంకటేశ్వరావు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ సందర్భంగా యువ శెట్టి బలిజ సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ,మిగిలిన చికిత్స ఖర్చుల కోసం సమాజంలోని దాతలు ముందుకు వచ్చి ఆపన్నహస్తం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ముషిని వెంకట రమణ,సెక్రెటరీ దంగేటి సాయి,బొక్కా ప్రసాద్,శీలం కొండబాబు, కడలి పార్థసారథి, మామిడిశెట్టి బాలాజీ,జోగి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పురాతన శివాలయంలో జనవరి 3న లక్షపత్రి పూజ




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో 3 జనవరి 2026 నూతన సంవత్సరంలో లక్షపత్రి పూజ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారా నిర్వాహకులు తెలిపారు.

పి. దొంతమూరు గ్రామంతో పాటు, పరిసర గ్రామాలకు ఉన్న ఏకైక శివాలయంగా పేరుగాంచిన అతిపురాతన(సుమారు 4000 వేల సంవత్సరాల) చరిత్ర కలిగిన దేవాలయంలో జరిగే ఈ మహత్తర వేడుకలో భక్తులు పాల్గొనాలని కోరారు. కొత్త సంవత్సరంలో జనవరి 3వ తేదిన పుష్యమి మాస అరుద్రా నక్షత్ర పౌర్ణమినాడు కుంటముక్కల సుభద్రరావు (అబ్బు) గారి కుమారుడు ఎన్నికల వ్యూహ్యకర్తగా తెలంగాణా రాష్ట్రంలో పేరుగాంచిన కె.వి.పి.ఆర్ కిరణ్ ఆధ్వర్యాన పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.


# అజ్జరం ఇత్తడి వస్తువుల స్టాల్ పరిశీలించిన పవన్ కళ్యాణ్

**– ఇత్తడి సామాన్ల స్టాల్ నిర్వాహకుడు పూడి శివశంకర్‌కు రూ.50,000లు ఇచ్చిన పవన్ కళ్యాణ్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి లో జరిగిన అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభ వేదిక వద్దకు వెళ్లేటప్పుడు వేదిక వెనక భాగంలో ఏర్పాటు చేసిన అజ్జరం ఇత్తడి వస్తువుల స్టాల్ ను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. ఇత్తడి వస్తువుల తయారీకి తరతరాల నుండి ప్రసిద్ధి చెందిన అజ్జరం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు ఇత్తడి వస్తువుల తయారీదారు పూడి శివశంకర్ ఇత్తడి వస్తువులను, రా మెటీరియల్‌ను ప్రదర్శనకు ఉంచి వచ్చిన అతిథులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చూపించారు. వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఇత్తడి వస్తువుల ప్రదర్శన చూసి పవన్ కళ్యాణ్ ముగ్ధులయ్యారు. అక్కడ ఉంచిన విగ్రహాలను వివిధ రకాల పాత్రలను చేత్తో పట్టుకుని పైకి తీసి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సభాస్థలికు కూతవేటు దూరంలోనే అజ్జరం గ్రామం ఉందని అక్కడి కళాకారులు అత్యంత నైపుణ్యంతో దశాబ్దాలుగా ఇత్తడి, కాంస్య ప్రతిమలు, పాత్రలు, వస్తువులు, అలంకార సామాగ్రి తయారు చేస్తున్నారని ఇవి దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని పవన్ కళ్యాణ్‌కు వివరించారు. అయోధ్య రామాలయంలో ఉన్న గంట కూడా అజ్జరం గ్రామంలో తయారై వెళ్లిందని శివశంకర్ పవన్ కళ్యాణ్‌కు వివరించారు. అక్కడ ప్రదర్శనకు ఉంచిన వస్తువుల్లో ఆయుర్వేద పదార్థాలు నూరుకునే ఒక వస్తువును చూసి దాని ఖరీదు ఎంత అని శంకర్‌ను అడగ్గా రూ.2200 లు అని సమాధానం ఇచ్చాడు. దీంతో రూ.2200 లు చెల్లించి ఆ వస్తువును తీసుకున్న పవన్ కళ్యాణ్ సభానంతరం తన దగ్గర ఉన్న 500 నోట్లకట్ట కూడా శివశంకర్‌కు ఇచ్చి హేలిప్యాడ్ వద్దకు బయలుదేరారు. దీంతో శివశంకర్ సంతోషంతో అవాక్కయ్యాడు. సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తమ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా తనకు వచ్చిన రూ 50వేల రూపాయలను తాను పదిలంగా దాచి ఉంచుకుంటానని సంతోషంతో ఉబ్బితబ్బిబ్బు అయ్యాడు. తనకు ఇంత చక్కటి అవకాశం కల్పించిన తమ నిడదవోలు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు పూడి శివశంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి పల్స్ పోలియో -ఎమ్మెల్యే



జగ్గంపేట, మేజర్ న్యూస్ : పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం తీసుకుందని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రాజపుడి పీహెచ్ సి వైద్యాధికారి పూజ, డాక్టర్ మురళి ఆధ్వర్యంలో జగ్గంపేట పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21 న పల్స్ పోలియో కార్యక్రమం తీసుకున్నామని అన్నిచోట్ల పల్స్ పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి పోలియోను అరికడదామని అన్నారు.

ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని డాక్టర్ పూజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భారత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీలా మహేష్, బో దిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ కుటమి నాయకులు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య వైస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపి, రెండేళ్ల కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు అండగా నిలిచి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా లెక్కచేయకుండా పేదల కోసం పెట్టినటువంటి సంక్షేమ పథకాల కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ప్రజలకు సంక్షేమం ద్వారా వచ్చే ఆర్థిక నగదును డిబిటి ద్వారా నేరుగా ప్రజల ఖాతాలోకి చేర్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. అంతేకాకుండా స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు మనం చూసినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4 పోర్టులను, 10 ఫిషింగ్ హార్బర్లను తెచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని చెప్పి గర్వంగా చెప్తున్నాను, అంతేకాకుండా పదివేలకు పైగా సచివాలయాలు, 11 వేలకు పైగా రైతులకు ఆర్.బి.కె కేంద్రాలు 45 వేలకు పైగా ప్రభుత్వ స్కూళ్ల ఆధునికీకరణ ఇలాంటివి ఎన్నో గ్రామ వార్డు స్థాయిలో పాలనాపరంగా అభివృద్ధి చేసి చూపించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు, గుడిమల్ల నాగలక్ష్మి, కుందురు రామిరెడ్డి, భోగాల వీరారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, అన్నెం వంశీకృష్ణారెడ్డి, చందా చంద్రశేఖర్ రెడ్డి, బారెడ్డి నరేందర్ రెడ్డి, సిలువేరు వీరభద్రయ్య, సిలివేరు శేఖర్ అన్నెం లక్ష్మి, ఆకుల సత్యనారాయణ, ప్రగళ్ళ రమేష్, సుబ్బమ్మ, ముహూర్తాల నాగమణి, కర్ణ లక్ష్మి, దామెర్ల శ్రీనివాస్, ఓరుగంటి రాజా, దామెర్ల బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'పి.జి.ఆర్.ఎస్' నిర్వహణ

**– ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన

**– నిండు జీవితానికి రెండు చుక్కలు..**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 0–5 సం.లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్ప కుండా వేయించాలని, పెద్దాపురం డివిజన్ డిప్యూటి డిఎంహెచ్ఓ డా. ఎన్.ప్రశాంతి తెలిపారు. దీనిలో భాగంగా పెద్దాపురం డివిజన్ 11 మండలాల పరిధిలో పిహెచ్‌సిల డాక్టర్ల పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమన్ని డిప్యూటి డిఎంహెచ్ఓ డా. ఎన్.ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా పులిమేరు పిహెచ్‌సిలో డా.శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి డా.ప్రభాకర్‌తో కలసి పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె తెలుపుతూ 22, 23 తేదిలలో ఇంటింటికి వెళ్ళి ఐదేళ్ళ లోపు పిల్లలందరిని పరిశీలించి, పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, అలాగే ట్రాన్సిట్ పాయింట్లలో కూడా పల్స్ పోలియో కార్యక్రమానికి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే పెద్దాపురం పట్టణంలో అర్బన్ పిహెచ్‌సిలలో డా. వంశీ, డా.రాజేష్‌లు, కాండ్రకోట పిహెచ్‌సి పరిధిలో డా.చంద్రకిరణ్ బాబుల ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జగ్గంపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్చార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అలాగే యువనేత రాంజీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మహిళలకు చీరలు పంపిణీ చేసి భారీ స్థాయిలో కార్యకర్తలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు జన్మదిన కేకు కట్ చేసి అభిమానులు కార్యకర్తలు మధ్య కోలాటం గా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. అలాగే వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం ఆధ్వర్యంలో ఆయన స్వగృహం వద్ద కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.